
కథ

# క్షమించు మిత్రమా

- జి. వెంకట కృష్ణారెడ్డి



**శకుంతల మనసులో శత కోటి ఆలోచనలు. గుండె శర వేగంగా కొట్టుకుంటోంది. ఇంత టైమైనా రఘు ఇంకా రాలేదేమిటి చెప్మా...! పొద్దున నేను చెప్పిన సంగతి మరిచి పోయాడా లేక నిజంగానే బిజీగా వున్నాడా? రోజుకొక వార్త పేపర్లో చదువుతోంది. కొంపదీసి అలాంటిదేమీ జరగలేదు కదా. ఛ!ఛ! మనసెందుకు ఇలా కీడు శంకిస్తోంది. పని ఒత్తిడి వల్ల లేటయి ఉంటుంది. అని తనకు తానే సర్ది చెప్పుకుంది శకుంతల.**

నిండు పున్నమి వెన్నెల్లో నిగ నిగ మెరుస్తోంది ఆమె మేను. పల్చటి తెల్లని షిఫాను చీరలో అదే కలర్ బ్లౌజ్‌తో, వాలు జడ నిండా నిండుగా మల్లెలు తురిమి పాలరాతి బొమ్మ లా కళ కళ లాడుతోంది.

తెల్లటి శరీర ఛాయ, కనువిందైన అంగ సౌష్టవం ఆమెది. పురుషుని పొందుకై ముందు ముందుకు వంగుతున్నట్టున్నాయి ఆమె పాలిండ్లు. ఇక మా వల్ల కాదంటూ తాము చందమామకు కనువిందు కావాలన్నట్లు మాటి మాటికి పమిట కొంగును జార విడుస్తున్నాయి. ఇక నీ విరహం తాళలే మంటూ ఆమె అడుగు వేసినప్పుడల్లా ఆమె పాదాలు చీర కుచ్చిళ్లను కిందికి లాగుతున్నాయి.

ఆఫీస్ నుంచి వచ్చీ రావడంతోనే శ్యామల్రావ్ తన అదృష్టానికి పొంగి పోయి చేతి లోని క్యారియర్ కింద కూడా పెట్టకుండా డాబా పై వరండాలో నిలుచుని తదేకంగా కళ్లతోనే శకుంతల అందాలను జుర్రు కుంటున్నాడు. అలా ఎంత టైమ్ గడిచిందో తనకు తెలియదు. ఆమె తనకు దక్కితే ఎంత బాగుండు ననుకున్నాడు. ఎన్నాళ్ల నుంచో అతని మనసులో కోరికగా వుంది. ధైర్యం చెయ్యాలనుకున్నాడు కాని కుదరటం లేదు.

అంతలోనే శ్యామల్రావ్ ఆలోచనలను ఛేదించే శబ్దం వినిపించి అదిరి పడి ఈ లోకానికి వచ్చాడు. తెల్లటి మారుతీ 100 0 సి..సి. వచ్చి ఇంటి ముందు ఆగింది. అందులోంచి ఒకరు దిగారు. అతనే డాక్టర్ రఘు – సైకియాట్రిస్ట్. ఆ ఊళ్లో మంచి ప్రాక్టీస్ ఉందతనికి.

రఘు అదృష్టానికి లోలోనే కుళ్లిపోయాడు శ్యామ ల్రావ్.

శకుంతల రఘుకు ఎదురొచ్చి విసురుగా బ్రీఫ్‌కేస్ అందుకుంది. ఆమె ముఖ కవళికలు గమనించిన రఘు తన వెంట తెచ్చిన లేటెస్ట్ కంచిపట్టు చీరను ఆమెకందించాడు.

అంత కోపంలోనూ ఆ చీర వంక చూడకుండా ఉండలేక పోయింది.

ప్రేమ, వినుగు కూడుకున్న కంఠంతో 'ఏంటండీ? ఉదయాన్నే వెళ్లేటప్పుడే ఎన్ని సార్లు చెప్పాను ఈ రోజు నా పుట్టిన రోజనీ, పెందలాడే రండి బయటకు వెళ్దామని.'

'సారీ శకుంతలా! హాస్పిటల్‌కి ఒక క్రిటికల్ సైకిక్ కేసు వచ్చింది. ఆ కేసును అర్థం చేసుకుని సరైన ట్రీట్‌మెంట్ మొదలు పెట్టే సరికి ఇదిగో ఈ ఆలస్యం' అన్నాడు.

'ప్రతి సారీ సారీ యేనా?' అంది.

అతడు చిలిపిగా 'ఈ సారి సారీతోబాటు శారీ కూడా తెచ్చాను కదా!'

'ఓ! కమాన్! యూ రియల్లీ మేక్ ఎ సీరియస్ సిచుయేషన్, ఇన్ టూ ఏ హ్యూమరస్ వన్!'

'ఐ డునాట్ ట్రీట్ పేషెంట్స్, ఐ ట్రీట్ దేర్ సైకాలజీ' అన్నాడు రఘు. ఇద్దరూ హాయిగా నవ్వుకున్నారు.

చాలా సేపు ఈ తతంగమంతా గమనిస్తున్న శ్యామల్రావ్ మనసులోకి అన్ని మలిన మైన ఆలోచనలు ప్రవేశించి బుర్రను కథాకళి ఆడిస్తున్నాయి.

రాత్రంతా వెర్రి మొర్రి ఆలోచనలతో సరిగ్గా నిద్రలేదతనికి. పాపం ఉదయాన్నే ఆఫీస్ టైమ్‌కు లేవ లేక పోయాడు. లేచే సరికి సూర్య కిరణాలు వెచ్చగా తాకడంతో, రాత్రి తనలో జరిగిన దానికి ముసి ముసి నవ్వులు నవ్వుకున్నాడు.

బద్ధకాన్ని పారదోలుతూ బెడ్‌రూమ్ నుంచి వరండాలోకి నడిచాడు.

ఎదురింటి డాబా పై తల ఆరబెట్టుకుంటున్న శకుంతల వన దేవతలా కనిపించింది.

ఆ సీన్ చూడగానే గత రాత్రి ఏమేమి జరిగిందోనన్న ఊహలు మెదడును తొలిచేశాయి.

ఆఫీసుకు వెళ్లాడన్న మాటే గాని అన్నీ అవే ఆలోచనలు. సాయంత్రానికి తల బరువెక్కి గుమ్మడికాయంతయ్యింది.

ఇక లాభం లేదని దుకాణం కట్టేసి చక చకా దగ్గరలోనున్న బార్ రెస్టారెంట్ వైపు నడక సాగించాడు శ్యామల్రావ్. మందు ఫుల్లుగా లాగించి ఇంటికి చేరాడు.



అవతల అలికిడి కావటంతో వరండాలోకి వచ్చాడు. మెల్లగా మాటలు వినిపిస్తున్నాయి.

'శకుంతలా! నాకు ఢిల్లీలో అర్జంటుగా ఎటెండ్ కావలసిన సెమినార్ ఒకటుంది. నేనిప్పుడే ఫ్లైట్‌కి వెళ్లాలి. రావడానికి రెండు రోజులు పట్టొచ్చు డోన్ట్‌వర్రీ, ఐ విల్ కాల్ యు ఫ్రమ్ ఢిల్లీ గుడ్‌నైట్' అంటూ ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లాడు- రఘు.

వికృతాలోచనలతో వున్న శ్యామలరావ్ ఇదే మంచి ఛాన్సనుకున్నాడు. జీవితంలో ఇంత మంచి అవకాశం జారవిడుచుకోవద్దన్న మారీచ బుద్ధితో మెల్లగా తలుపు తట్టాడు.

అప్పుడే తలుపు గడియ వేసిన శకుంతల 'బహుశా రఘు ఏమన్నా మరిచిపోయాడేమోనని వెంటనే తలుపు తీసింది.

అంతే. చాలా కాలం నుంచి కోరికగా వుండటం వల్ల దుశ్శాసనుడి మారు రూపంలా శకుంతలపై పడ్డాడు. శకుంతల ఇక తన వల్ల కాదేమోనని బెంబేలు పడింది. గింజుకోవాలన్నా ఇక శక్తి మిగల లేదు. రగిలిన కోరికతో ఆమెను కైవశం చేసుకోబోతున్నాడు. ఒక్కసారి కళ్లు మూసుకుంది.

అంతే. అంతా ఒక్క క్షణంలో జరిగిపోయింది.

శకుంతల కళ్లు తెరిచే సరికి ఎదురుగా డాక్టర్ రఘు కనిపించాడు. ఆమె కంతా అయోమయంగా వుంది.

'ఏం జరిగింది అడిగింది.

'యూ జస్ట్ రిలాక్స్. నథింగ్ టు వర్రీ. ఐ కిక్‌డ్ దట్ బాస్టర్డ్. హి ఫెల్ అన్‌కాన్షియస్.' అని కోపాన్ని అవుకుంటూ చెప్పాడు.

ఏదో టెక్నికల్ రీజన్స్ వల్ల లాస్ట్ మినిట్‌లో ఢిల్లీ ఫ్లైట్ క్యాన్సిల్ అయింది. అంతే వెంటనే తిరిగి వచ్చానన్నాడు. 'ఓ మైగాడ్ ఇంతలో ఎంత గండం తప్పింది. ఇన్నాళ్ల నా శ్రమ వృథా అయ్యేది- థ్యాంక్ గాడ్ షి ఈజ్ సేవ్‌డ్.' అనుకున్నాడు.

కొంత సేపటికి ఆమె పూర్తిగా తేరుకుంది. 'శకుంతలా జరిగింది ఒక పీడ కలలా మర్చిపో. ఈ పరిస్థితిలో ఇక నేను ఢిల్లీ వెళ్లను.

నో నో... ఐ కాంట్ వెయిట్ ఎనీ మోర్- వెంటనే ఈ విషయం డాక్టర్ అర్జున్‌కి రాయాలి. ఐ వాంట్ హిమ్ టు కమ్ బ్యాంక్ ఇమ్మీడియట్లీ' అనుకున్నాడు.

శ్యామలరావ్ ఈ అవమానం భరించ లేక అమెరికాలో వున్న డాక్టర్ అర్జున్ అడ్రస్ అతనికి తెలిసి వుండటం వల్ల ఆ మరునాడే శకుంతలపై లేనిపోనివి కల్పించి తను చూస్తున్న దృశ్యాలకు వికృత రూపాలు కల్పించి అర్జున్‌కు కేబుల్ చేశాడు.

అర్జున్‌కి శ్యామలరావ్ కేబుల్, డాక్టర్ రఘు ఉత్తరం చేరాయి. హుటాహుటిన ప్రయాణానికి సిద్ధమయ్యాడు.

తనను రిసీవ్ చేసుకోడానికి శ్యామలరావ్‌ను ఎయిర్‌పోర్ట్‌కు రమ్మంటూ కేబుల్ చేశాడు అర్జున్.

కేబుల్ అందుకున్న శ్యామలరావ్ తన పాచిక పారి నందుకు వికృతానందాన్ని పొందాడు.

డాక్టర్ అర్జున్ దగ్గరనుంచి ఎటువంటి సమాధానం రాకపోయే సరికి రఘు మనసులో ఆందోళన బయలు దేరింది.

శకుంతల మనసేమీ బాగోలేదు. ఆఫీసుకు వెళ్లాలన్న మూడ్ లేదని మానేసింది.


తనకు గ్రీన్ కార్డ్ రాగానే వెంటనే రప్పించుకుంటానన్న డాక్టర్ అర్జున్ పెళ్లయిన ఏడాది నుంచీ అక్కడేం చేస్తున్నట్టు? అసలు తీరిక లేదా? లేక అక్కడేమన్నా మళ్లీ... ఛ!ఛ!అలా జరగదు.

ఒక నెల రోజుల సెలవుపై వచ్చిన డాక్టర్ అర్జున్ ఓ పెళ్లిలో తనను చూసి బాగా నచ్చానని పెద్దవాళ్లని బలవంతం చేసి వెంటనే ముహూర్తాలు పెట్టించాడు. అంతా సినిమాల్లో కంటే ఫాస్టుగా జరిగిపోయింది.

తను అతనితో గడిపింది కేవలం ఆ ఒక్క శోభనపు రాత్రి మాత్రమే ఆ మరునాడే అతడు అమెరికా వెళ్లిపోయాడు.

అసలతను ఇండియాకు వచ్చింది నన్ను మానసిక క్షోభ పెట్టడానికేనా? అందరూ అమెరికా అబ్బాయితో తన పెళ్లిజరిగినందుకు ఎంతగానో మురిసిపోయారు. ఆతర్వాత ఎవ్వరూ నా బాధ పట్టించుకోలేదు. అతను వెళ్లిన కొద్ది రోజులకే తనకు హైదరాబాద్‌లో ఉపయోగం రావడం అప్పట్లో సంతోషాన్ని కలిగించింది.

సిటీకి చేరిన కొత్తల్లో అమ్మా, నాన్నా కొన్నాళ్ల



పాటు తనతోనే ఉన్నందు వల్ల అంతా సాఫీగానే సాగిపోయింది. ఊళ్లో పని వత్తిడి వల్ల శకుంతల అమ్మా, నాన్నా ఊరెళ్లిపోయారు.

ఒంటరిగా వుండటంతో ప్రారంభ మయ్యాయి ఆమె కష్టాలు. పోకిరి జనం పోరు పడ లేక విమెన్స్ హాస్టల్‌లోకి షిఫ్ట్ అయింది. కానీ, అక్కడి పాలిటిక్స్, హాస్టల్ భోజనం సరి పడక మళ్లీ ఓ ఇల్లు అద్దెకు తీసుకుని హాస్టల్ నుంచి బయటికి వచ్చింది.

ఆఫీస్ లోని మగ మహారాజులతో ఎలాగో లాగా నెగ్గుకొస్తోంది. కానీ ఇంటి చుట్టూవున్న కొద్ది మంది బ్యాచిలర్ కుర్రాళ్లతో అడపా, దడపా సమస్యలు వస్తుండేవి. వాటి మూలాన చాలా ఇళ్లు మారింది.

ప్రస్తుతం వున్న ఇంట్లో కొంత మన శ్శాంతి కలిగిందామెకు. కొద్ది రోజులకు ఎదురింటి డాబాపై శ్యామ్‌రావ్ దిగాడు. కొత్తలో బాగానే వుండేవాడు. కొన్నాళ్లకు అతడు డాక్టర్ అర్జున్‌కి స్నేహితుడని తెలిసి సంతోషించింది. చొరవ తీసుకుని మాట్లాడటం, వీలు దొరికినప్పుడల్లా ఇంటికి రావడం మొదలు పెట్టాడు శ్యామ్‌రావ్.

తను క్యాజువల్‌గా తీసుకునేది. అప్పుడప్పుడూ చిన్న చిన్న పనులు చేసి పెట్టేవాడు. తనకు ఓ స్నేహితుడి అండ దొరికింది కదా అని సంతృప్తి పడింది.

ఓ రోజు అతను బాగా తాగిన మైకంలో ఇంటికొచ్చి ఏదేదో వాగేడు. తన కనహ్యా మేసింది.

ఎంత మోసం! ఇన్నాళ్లు భర్త స్నేహితుడని అభిమానించి నందుకు ఇలా ప్రవర్తిస్తాడా. ఎంత ధైర్యం? ఛ! ఛ! మిత్ర ద్రోహి అనుకుంది.

ఆదే సమయంలో శకుంతల ఇంటి ఓనర్ డాబా పైకి రావడంతో తనకు గండం తప్పింది. ఆనాటి నుంచి అతనిపై నెగటు పుట్టింది ఆమెకు.

## గుండె దానం చేసిన సునీల్‌శెట్టి

సినిమావాళ్లు చేసే ప్రతిచిన్న పనికీ ఎక్కువ పబ్లిసిటీ కోరుకుంటారు. ఇక ఉన్న దానికీ చిలవలూ పలవలూ చేర్చి వ్రాయడం పత్రికల వాళ్లకి మామూలే. అయితే ఇదేమీ కాకుండా నిజమైన మంచిపని ఇటీవల సునీల్‌శెట్టి చేశాడు. న్యూఢిల్లీలో ఒక ఛారిటీ ఫంక్షన్‌లో పాల్గొన్న సునీల్‌శెట్టి తన తదనంతరం తన గుండెని దానం చేశాడు. మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్ తన కళ్లని దానం చేసింది. ఇలాంటి పనులు చేసినప్పుడే తెరమీదే కాకుండా నిజజీవితంలో కూడా హీరోలుగా మిగిలిపోతారు.

బరువెక్కిన గుండెతో, మానసిక వ్యథతో కార్లిద్దుకుంటూ ఆఫీసు నుంచి ఇంటి కొస్తున్న దారిలో ఓ రోజు స్పృహ తప్పి పడి పోయింది. రెండు మూడు గంటల తరువాత గాని శకుంతలకు స్పృహ రాలేదు. ఏం జరిగింది నన్ను ఇక్కడికి ఎవరు తీసుకొచ్చారన్నట్లుగా డాక్టర్ వంక చూసింది.

'డోన్ట్ వర్రీ జస్ట్ రిలాక్స్. ఎవ్రీ థింగ్ విల్ బి ఆల్‌రైట్. రోడ్డు మీద స్పృహ తప్పి పడున్న మిమ్మల్ని చూసి అటుగా వెళ్తున్న నేను చూసి మిమ్మల్ని ఇక్కడి క్లినిక్‌కు తీసుకొచ్చాను' అన్నాడు డాక్టర్ రఘు.

డాక్టర్ రఘు– సైకియాట్రిస్ట్. మంచి పేరున్న వాడు. ఆమె మానసిక పరిస్థితిని గ్రహించి తన కారులో ఆమెను ఇంటి దగ్గర దిగబెట్టాడు.

అలా మొదలయ్యింది వాళ్ల పరిచయం. ప్రతి రోజూ వాళ్లు ఏదో చోట కలవడం ప్రారంభమయింది.

ఆమె సైకాలజీ తెలుసుకున్న రఘు ఆమెకు మానసికానందాన్ని ఇవ్వడానికి శత విధాల ప్రయత్నించాడు.

అతడు తరచూ శకుంతల ఇంటికి వచ్చేవాడు. ఆమెకు అతని పరిచయం, అతని మాట తీరు, ఆ హ్యూమర్ బాగా నచ్చాయి. అలా చనువు పెరిగింది.

ఇవన్నీ గమనించిన శ్యామ్‌రావ్ మనసులో మాత్రం కుళ్లు పెరిగింది. వాళ్ల పరిచయాన్ని, చనువును ఓర్వలేకపోయాడు. తనకు దక్కని అందాన్ని డాక్టర్ రఘు పొందుతున్నాడన్న అసూయ బాగా పెరిగిందతనిలో. తను అంతగా అనహ్యించుకున్న శకుంతల అతనితో అంత చనువుగా ఎందుకుంటోంది. తను చేస్తే అది తప్పు– అతడు చేస్తే మాత్రం ఒప్పు! ఎలా అవుతుంది అనుకున్నాడు శ్యామ్‌రావు.

అప్పటి నుంచి సమయం కోసం చూస్తున్నాడు. ఎలాగైనా శకుంతలపై కక్ష సాధించుకోవాలన్న దుర్బుద్ధి పుట్టిందతనిలో.

ఈ రోజే డాక్టర్ అర్జున్ వస్తున్నాడు. తను చూసిందంతా అతనితో చెప్పాలి. తన కక్ష ఎలాగయినా సాధించాలన్న దృఢ నిశ్చయంతో ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లాడు శ్యామ్‌రావు.

ఫ్లైట్ లాండ్ అవడానికి ఇంకా గంట టైముంది. దిక్కుతోచక ఎయిర్ పోర్టంతా కలియ తిరుగుతున్నాడు. ఓ సినీ మ్యాగ్‌జైన్ కొని అందులోని బొమ్మలతో శకుంతలను ఊహించుకున్నాడు. ఎంత అందగత్తె! తను లోబరుచుకోవాలని విశ్వప్రయత్నం చేశాడు. కానీ ఫలితం శూన్యం.

ఓపిక నశించి వాళ్ల ఆనందాన్ని చూడలేక ఆఖరి ప్రయత్నమే గత రాత్రి తాను చేసిన నిర్వాకం. 'ఛ! తను ఎంత నష్టపోయాను ఈ పిచ్చిలో పడి. ఆమె అందానికి ఆరాట పడుతూ టైమంతా వేస్టు చేశాను. ఇంత జరిగాక ఆమెపై ప్రతీకారం తీర్చుకోకుండా వుండకూడదనుకున్నాడు.

అతని ఆలోచనలకు ఆటంకం కలిగిస్తూ ఫ్లైట్ లాండ్ అవుతున్న అనౌన్స్‌మెంట్ వచ్చింది.

శ్యామ్‌రావు దండ పట్టుకుని డాక్టర్ అర్జున్ రాకకై ఎదురు చూస్తున్నాడు.

దూరం నుంచే శ్యామ్‌రావుని చూసిన అర్జున్ చేయిని ఊప సాగాడు. ఆ పలకరింతకు ఉక్కిరిబిక్కిరి అవుతూ తను ఏమేమి చెప్పాలనుకున్నాడో ఓ సారి నెమరు వేసుకున్నాడు. ఇద్దరూ ట్యాక్సీలో ఇంటికి బయలు దేరారు. దారిలో తన మనసులోని మలినాన్నంతా వెళ్లగక్కాడు.

ఇంటి ముందు ట్యాక్సీ ఆగింది. 'నేను మళ్లీ కలుస్తా అర్జున్' అంటూ వెళ్లబోయాడు శ్యామ్‌రావ్.

'ఓ! వాట్ ఈజ్ ద హర్రీ! కమాన్ హావ్ ఎ కప్ ఆఫ్ కాఫీ' అన్నాడు అర్జున్.

ఏదో సైకలా అన్నాడు గాని శ్యామ్‌రావ్‌కి మనసులో అక్కడ జరిగే కురుక్షేత్రం కళ్లారా చూడాలనుంది. 'ఓ! ష్యూర్!' అంటూ అర్జున్‌కి తోకలా వెనకాలే వెళ్లాడు.

కాలింగ్ బెల్ మోగిన శబ్దానికి మెల్లగా తలుపు తీసింది శకుంతల. ఒక్క క్షణం నిశ్చేష్టురాలైంది. తలవని తలంపుగా వచ్చిన అర్జున్ రాక ఆమెకు ఎక్కడ లేని సంతోషాన్ని కలిగించింది. భయం, బాధ, ఆనందం, కోపం సమ్మిళితమైన కంఠస్వరంతో అర్జున్‌ని ఆహ్వానించింది శకుంతల. ఆ వెనకే గుంటనక్కలా పొంచి వున్న శ్యామ్‌రావ్‌ను చూసి గుండె ఆగినంత పనైందామెకు.

'ఇప్పుడు నా పరిస్థితి ఏమిటో? అర్జున్ న్ను క్షమిస్తాడా! అయినా ఏ మగవాడు మాత్రం సహించగలడు– తను పరాయి మగవాడితో చనువుగా వున్నట్టు తెలిసిన తరువాత కూడా అర్జున్ తనను భార్యగా అంగీకరిస్తాడా? ఒక వేళ అర్జున్ కాదంటే రఘు ఒప్పుకుంటాడా? తనకు శీల పరీక్ష పెడతాడా? ' ఇలా పరి పరి విధాలా ఆలోచిస్తోంది. రఘు నన్ను ఎలా కాపాడ గలడు? అయినా ఏ ఆధారాలున్నాయని రఘుని నమ్ముతాడు. ఒక మగవాడు, ఆడది కలిసి ఇన్నాళ్లు ఒకే ఇంట్లో ఉన్నారని తెలిసి ఎవరు మాత్రం నమ్మగలరు? అని

తనకు తానే ప్రశ్నించుకోసాగింది. పిచ్చెక్కించే ఆలోచనలతో వంట గది లోకి వెళ్లింది. గుండె వేగంగా కొట్టుకో సాగింది. బాత్ రూమ్ నుంచి బయటి కొచ్చిన రఘు 'హాయ్! అర్జున్! వాట్ ఎ సర్‌ప్రైజ్ ' అంటూ ఆలింగనం చేసుకున్నాడు. అ పక్కనే వున్న శ్యామల్రావ్‌ని చూసే సరికి వొళ్లు తెలియని కోపంతో 'యూ ఛీట్, హౌ డేర్ యు కేమ్ హియర్, గెట్ అవుట్ ఆఫ్ మై సైట్' అంటూ విరుచుకు పడ్డాడు.

శ్యామల్రావ్ మాత్రం ఏమీ తెలియని వంగనా చిలా 'చూశావా అర్జున్! వాళ్ల గుట్టు బయట పడిందని నా మీద రఘుకు ఎంత కసిగా ఉందో ' అన్నట్టుగా ఫేస్ పెట్టాడు.

అప్పటి వరకు ఎంతో ప్రశాంతంగా కనిపించిన అర్జున్ 'కూల్‌డౌన్ రఘు!' అంటూ ఆమనయించాడు.

శ్యామల్రావ్ కేసి చూస్తూ సో నీ అనుమానమే నిజమయ్యే విధంగా ఉందన్నాడు అర్జున్. శ్యామల్రావ్ ముఖం 1000 ఓల్టుల బల్బులా వెలిగింది.

'బట్ శ్యామ్! యుసీ. శకుంతల నాకు నీ గురించి చాలా సార్లు రాసింది.

'అవును. నేను ఆమెకు తోడుగా వుంటూ చాలా సహాయం చేశానన్నాడు' శ్యామల్రావు.

'వాట్ ఓన్లీదట్! తరువాత నువ్వు చేసిన ఘన కార్యాలు కూడా రాసింది.'

అంతే. శ్యామల్రావు ముఖం కళా విహీనంగా మారసాగింది.

'శ్యామ్! లెటజ్ కమ్ టు ద పాయింట్. ఇక నీవు రఘు గురించి తెలుసుకోవాలి కదూ.'

'హి ఈజ్ మై చైల్డ్‌హుడ్ ఫ్రెండ్. నీ వెకిలి చేష్టలు భరించలేక, రోజు రోజుకీ నువ్వు మితిమీరడం సహించలేక నీ దుష్ట ఆలోచనల గురించి అంతా నాకు వివరంగా రాసింది శకుంతల. వెల్ ఆ పరిస్థితిలో నాకేం చేయాలో తోచలేదు. పని వత్తిడి వల్ల రాలేక పోయాను. ఓ సెమినార్‌లో అనుకోకుండా రఘును పర్సనల్‌గా కలవడంతో నా సమస్యకు పరిష్కారం దొరికినట్లయింది. స్నేహానికి ప్రాణమిచ్చే రఘు నా వ్యథ అర్థం చేసుకుని 'శకుంతల పర్సనల్ కేర్ తీసుకుంటాను' అని హామీ ఇచ్చాడు. శకుంతలకు సైకిక్ ట్రీట్‌మెంట్ ప్రారంభించాడు. తన పెళ్లిన నా గురించి నాయిదా వేసుకుని ఎంతో ఇబ్బందిగా వున్నా కేవలం శకుంతల గురించి తన ఇల్లు మార్చుకొని ఆమెకు తోడుగా వున్నాడు రఘు. యూ నో హి ఈజ్ గివెన్ అజ్ ఈ న్యూ లైఫ్. బట్ యూ, యూ బ్లడీ ఛీట్! స్నేహాన్ని ఆసరాగా తీసుకుని నా కాపురంలో చిచ్చు పెట్టాలన్న ఒకే ఒక్క కక్షతో ఇందంతా చేశావు. నీ కసలు స్నేహానికి విలువ తెలుసురా? ఒంటరిగా వున్న ఇల్లాలి పై దౌర్జన్యం చేస్తావురా? ' అంటూ శ్యామ్ చెంప ఛెళ్లు మనిపించాడు అర్జున్. ఇంతలో దుఃఖ సాగరం నుంచి తేరుకున్న శకుంతల కాఫీ కప్పులతో రంగ ప్రవేశం చేసింది. శకుంతల దగ్గరకొచ్చి 'క్షమించ గలిగితే ఈ నీచుణ్ణి క్షమించు చెల్లీ!' అంటూ వేడుకున్నాడు శ్యామ్.

తను చేసిన దారుణానికి తనపైనే అసహ్యమేసింది శ్యామ్‌కి. 'ఛీ!ఛీ! ఎంత పని చేశాను? స్నేహితుడి కుటుంబాన్ని ఛిన్నా భిన్నం చెయ్యాలన్న నీచమైన ఆలోచన మనసులోకి ఎందుకు వచ్చింది? కోరికతో కళ్లు మూసుకుపోయి ప్రవర్తించినందుకు నాకు తగిన శాస్తే జరిగిందనుకున్నాడు' శ్యామ్.

'ఐ యామ్ సారీ అర్జున్. నన్ను క్షమించు. మళ్లీ జన్మలో ఎప్పుడూ మిత్ర ద్రోహం తల పెట్టనంటూ చేతిలో చేయి వేసి ప్రామిస్' అంటూ దూరంగా వెళ్లిపోయాడు శ్యామ్.

---

విన్నపాలు

# అర్థసత్య

కావాలననే వెళ్ళానా ఏంటి ఆదేశం? ఓ మంచు పొడలో బుగ్గల తడిసాగ. మిత్రుడు కన్నాగెగాడు కారణం. కాలూనాను నా ఎడమ మడమ మీద. నా ఉద్యోగం గోతులు తవ్వటం. కన్నాగెగాడు బ్రిడ్జీల కావిళ్ళు మోస్తాడు. నీళ్ళ కావిళ్ళు మోసే కన్నాగెగాడ్ని నా ఇహన్నించి పరానికి పంపించారు. వెళ్తూ వెళ్తూ నా ఒళ్ళో కన్నీళ్ళు వొణికించాడు వాడు. నేనొక్కడ్నే అయ్యేప్పటికి నాకంటూ ఉంటానికి ఓ ఇల్లాల్లాంటిదాన్నిమ్మన్నాను. 'అయిదర్/ఆర్' నీకైం కావాలో కోరుకోమ్మన్నారు. ఏదైనా అర్ధనగ్నమేనన్నారు. అధోజ్ఞానభాగం కొరుక్కున్నాను. పరదేశంలో కన్నాగె గాడికి ఊర్ధ్వ భాగమిచ్చారట! వాడి అర్ధనగ్న సత్యపు ఫుటోగ్రాఫుని నాకంపించాడు. వాడి పెళ్ళాం పేరు చన్నాగె. నాకొచ్చిన వాటాకి బాహువుల్లేవు ఆకసంలో బ్లూబెల్స్‌ని తుంపటానికి. అసలు జుట్టు లేదు కబరీ భరం లేదు కుంకుంమ లేదు తిలకం లేదు తడి పెదవులూ లేవు కన్నీళ్ళ పిడిబాకులూ లేవు ఈ అయిదర్/ఆర్ దేహాన్ని ఇన్నాళ్ళూ కాపరం చేసినదాన్ని కాస్తా వైసీవెర్సా చేద్దామని కన్నాగెగాడికి నా ఒట్టివేళ్ళ తొడల దేహాన్ని పంపి వాడి వాటాయైన మర్మావయాల్లేని తెల్లని ఆత్మని నేను ఉంచుకున్నాను. చక్రాల కుర్చీలో దాన్ని జరిపిస్తుంటే నా ఉద్విగ్న నగ్నార్ధ నిమ్న భాగంలో గిచ్చేదని ఆత్మనొవ్వూ దేహపు కొవ్వూ ఊర్ధ్వ మూలమధఃశాఖం. ఏ ముక్క కావాలో తెలీక వేలాడే ఉరికొయ్య పూర్ణ దేహాన్ని నేను

–మో